క్లుప్తంగా

విద్యార్థులు ఉన్నత స్థాయిలో రాణించాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో

గంగాధర: విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయిలో రాణించాలని జిల్లా విద్యాధికారి జనార్దన్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం మధ్యాహ్నం సందర్శించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న సమ్మెటీవ్ పరీక్షను పర్యవేక్షించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు షూ, యూనిఫాం వేసుకొని పాఠశాలకు రావాలని సూచించారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.

సన్మానం



సన్మానిస్తున్న సూర్యకిరణ్, శ్రావణ్, తదితరులు

హుజూరాబాద్‌రూరల్: కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా సత్తు మల్లేశం బాధ్యతలు స్వీకరించగా మంగళవారం యువజన విద్యార్థి సంఘం నాయకులు కొలుగూరి సూర్యకిరణ్, టేకుల శ్రావణ్ మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాలతో సత్కారించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అల్లెపు విజయ్, చెంచెల మణిదీప్, కమటం సందీప్ తదితరులున్నారు.

గన్నేరువరం: తెలంగాణ బీసీ సంక్షేమ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు పుల్లెల జగన్, తెలంగాణ రైతు హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు పుల్లెల రాములు శాలువాలతో సన్మానించారు. భవిష్యత్‌లో కాంగ్రెస్ పార్టీకి మరిన్ని సేవలు అందిస్తూ ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు.

తాగునీటి సరఫరాపై సమీక్ష

జమ్మికుంట: పట్టణంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో భీమేశ్ అధ్యక్షతన మండలంలోని గ్రామాల్లో తాగునీటి సరఫరాపై మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా తాగునీటి సరఫరా, ప్రభుత్వ సిబ్బందితో బీసీ కులగణనపై సర్వే నిర్వహణకు సమాయత్తం చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీవో వెంకటేశ్వర్లు, ఆర్‌డబ్ల్యూఏఈ రమ, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

పార్టీ అభ్యర్థులు మభ్యపెడతారు



వాకర్స్‌తో డాక్టర్ బండారి రాజ్‌కుమార్

హుజూరాబాద్‌రూరల్: నిరుద్యోగుల గొంతుకనై నిత్యం పోరాడుతానని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు అవకాశం కల్పించాలని టీజీఎఫ్ ఫౌండర్ డాక్టర్ బండారి రాజ్‌కుమార్ అన్నారు. పట్టణంలోని హైస్కూల్ క్రీడా మైదానంలో మంగళవారం ప్రచారం నిర్వహించారు. వాకర్స్‌తో మాట్లాడారు. పట్టభద్రులు ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. పార్టీల తరఫున పోటీచేసే అభ్యర్థులు మభ్యపెడతారని, సరైన గుణపాఠం చెప్పాలన్నారు.

రూ.11,116 విరాళం



సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

గన్నేరువరం: మండలంలోని ఖాసీంపేట శ్రీమానసాదేవి ఆలయానికి గ్రామానికి చెందిన బొజ్జ ఎల్లయ్య రూ.11,116ఆలయ కమిటీ సభ్యులకు మంగళవారం విరాళంగా అందజేశారు. సభ్యులు ఆయనను శాలువాతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ చైర్మన్ ఏలేటి చంద్రారెడ్డి, కర్నె లక్ష్మణ్, బద్దం వెంకట్‌రెడ్డి, రాంరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

యువకుల రక్తదానం



చిగురుమామిడి: నవాబుపేటకు చెందిన ప్రణీతి ఫౌండేషన్ యువకులు మంగళవారం రక్తదానం చేశారు. కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో కొందరికి రక్తం అవసరం కాగా గ్రామంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. యువకులను పలువురు అభినందించారు. సభ్యులు బోయిని ఉమేశ్, తిరుపతి, సంపత్, ఉమేశ్, కుమ్మం నవీన్ పాల్గొన్నారు.

యాసంగి సాగు ప్రశ్నార్థకం..!

- ఎస్సారెస్పీ ఉపకాల్వల్లో పేరుకుపోయిన పిచ్చిమొక్కలు, చెత్త
- చివరి ఆయకట్టుకు నీరందడం కష్టమే
- క్షేత్రస్థాయిలో పర్యటించని అధికారులు
- చెత్తను తొలగించే చర్యలు చేపట్టాలని కోరుతున్న రైతులు



కాలువలో పిచ్చిమొక్కలు, గడ్డి

వీణవంక: వ్యవసాయాధారిత వీణవంక మండలంలో 26 గ్రామ పంచాయితీలుండగా 29 వేల ఎకరాల సాగుభూమి ఉంది. నవంబర్ చివరి నుంచి యాసంగి నారు పోసే అవకాశం ఉంది. ఈలోపే చెత్తను తొలగించాలని రైతులు కోరుతున్నారు. గతేడాది ఉపకాల్వల మరమ్మతులు చేయకపోవడంతో వరికి చివరి దశలో నీరందక రైతులు నష్టపోయారు. ఈసారి కూడా రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని రైతులు వాపోతున్నారు. వీణవంక, జమ్మికుంట, హుజూరాబాద్, శంకరపట్నం మండలాల రైతులకు ఎస్సారెస్పీ నీరే దిక్కు. ఇక్కడి రైతులు ఎక్కువగా వరిని సాగు చేస్తారు.

ఉపకాల్వలలో పేరుకుపోయిన చెత్త

యాసంగిలో 22 వేల ఎకరాల్లో వరి సాగవుతుందని అధికారులు ప్రణాళిక రూపొందించారు. ఎల్‌ఎండీ నుంచి మండలానికి డీబీఎం 15, 6, 7 కాలువల ద్వారా 16 గ్రామాలకు నీరు అందుతుంది.. డీబీఎం 15 కెనాల్ కాలువ పరిధిలో బేతిగల్, కనపర్తి, వల్భాపూర్, నర్సింగాపూర్, వీణవంక గ్రామాలుండగా సుమారు రెండువేల ఎకరాలకు నీరు పారాలి. కానీ దీని పరిధిలోని కాల్వలు చెత్తతో నిండిపోయాయి. ఫలితంగా చివరి ఆయకట్టుకు నీరు అందడం కష్టమేనని రైతులు అంటున్నారు. డీబీఎం 6 పరిధిలో కూడా ఇదే దుస్థితి. రైతులకు వరి ప్రధాన పంట కావడంతో రైతులు ఎస్సారెస్పీ నీటినే ఆధారపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి కాల్వల్లో పేరుకుపోయిన చెత్తను తొలిగించేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

> హుజూరాబాద్ నియోజకవర్గ రైతులకు ఎస్సారెస్పీ వరప్రదాయిని, సగానికి పైగా వ్యవసాయ భూములకు కాల్వ ద్వారా నీరు అందుతుంది. అయితే ఉపకాల్వలో చెత్త పేరుకుపోవడంతో యాసంగి సాగుకు ప్రశ్నార్థకంగా మారింది. చివరి ఆయకట్టుకు నీరు అందుతుందో లేదోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. రెండేళ్లుగా కెనాల్‌కు మొదట ఉన్న రైతులు మాత్రమే లబ్ధిపొందుతున్నారని చివరివరకు నీరందడం లేదని అన్నదాతలు వాపోతున్నారు.

చెత్తను తొలగించాలి

రెండేళ్లుగా కాలువల మరమ్మతు చేపట్టకపోవడంతో మొదట ఉన్న భూములకే సాగునీరు చేరుతుంది. కొన్నిచోట్ల కాలువలకు తూములు కూడా సరిగాలేని పరిస్థితి. డీబీఎం 15 పరిధిలోని ఉపకాల్వల ద్వారా చివరి ఆయకట్టుకు సరిపడా నీరు అందడంలేదు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని కాలువల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి యాసంగి పంటలకు నీరందించేలా చర్యలు తీసుకోవాలి.

– మ్యాక సమ్మయ్య, రైతు సంఘం నాయకులు



శంకరపట్నం: మంచినీటి సరాఫరాపై జిల్లా అధికారులు నాలుగు రోజుల పాటు గ్రామ పంచాయతీ పంపు ఆపరేటర్లకు శిక్షణ ఇచ్చినా ఫలితం లేదు. కేశవపట్నం సాంఘిక సంక్షేమ హాస్టల్ ఎదుట మంచినీటి పైపులైన్ గేటువాల్వ్ లీకేజీలో ఉంది. నీరు నిలిచినా అధికారులు పట్టించుకోవడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
ప్రభాకర్, ప్రత్యేక అధికారి, కేశవపట్నం, సెల్ నం : 99899 30713

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9848408781, 8790144227, 9393557752

భారీ ట్రాఫిక్‌జామ్



రామడుగు: కరీంనగర్–జగిత్యాల జాతీయ రహదారిపై వెదిర గ్రామ శివారులో మంగళవారం సాయంత్రం ఆర్టీసీ బస్సు టైర్ పంక్చర్ కావడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. రహదారి మధ్యలో బస్సు నిలిచిపోవడంతో వాహనాలు ఎటూ వెళ్లలేని పరిస్థితి నెలకొనడంతో వాహనాలు ఒకవైపు నుంచి వెళ్లాల్సి వచ్చింది. దీంతో ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులుపడ్డారు.

కవితా సంకలనం ఆవిష్కరణ

హుజూరాబాద్‌రూరల్: పట్టణానికి చెందిన ప్రముఖ కవి, రచయిత నాగుల సత్యంగౌడ్ పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని రచించిన పోలీస్ అమరవీరుల పాత్ర తరతరాలకు తరగని చరిత్ర కవితా సంకలనాన్ని కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాములు, అనిల్‌గౌడ్ తదితరులున్నారు.

ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌తో బీసీలకు అన్యాయం



మాట్లాడుతున్న సంజయ్‌కుమార్, తదితరులు

హుజూరాబాద్‌రూరల్: ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌తో బీసీలకు అన్యాయం జరుగుతుందని, జీవో నంబర్ 29 రద్దు చేయాలని బీసీ ఆజాదీ యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు జక్కని సంజయ్ కుమార్ అన్నారు. పట్టణంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. అగ్రకులాల జనాభా లెక్కలు లేనప్పుడు, అగ్రకులాల్లో ఉన్న పేదలను ఏ విధంగా గుర్తిస్తారని ప్రశ్నించారు. ఐదుశాతం ఉన్న అగ్రవర్ణాలకు 10 శాతం రిజర్వేషన్లు కట్టబెట్టడం సరికాదని, జీవోను చేయాలని డిమాండ్ చేశారు. గ్రూప్–1 నియామకాల్లో బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టాలని, న్యాయం జరిగే వరకు బీసీలందరూ సంఘటింగా పోరాటం చేయాలని పిలిపునిచ్చారు. అనంతరం కాట్రపల్లి గ్రామానికి చెందిన చిలకమరి శ్రీనివాస్‌ను బీసీ ఆజాదీ యూత్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు పంజాల రేవంత్, కూరపాటి రామచంద్రం, సాగర్, రుతిక్ తదితరులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు వేయించాలి



పోతిరెడ్డిపేట గ్రామంలో టీకా వేయిస్తున్న జిల్లా పశువైద్యసంవర్ధకశాఖ అధికారి వేణుగోపాల్

హుజూరాబాద్‌రూరల్: వ్యాధులు సంక్రమించకుండా పాడిరైతులు తప్పనిసరిగా పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలని జిల్లా పశువైద్య సంవర్ధకశాఖ అధికారి వేణుగోపాల్ అన్నారు. మండలంలోని పోతిరెడ్డిపేట గ్రామంలో మంగళవారం గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమానికి హాజరయ్యారు. ఈసందర్భంగా రైతులనుద్దేశించి మాట్లాడుతూ పశువులు వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు కార్యక్రమం చేపడుతున్నామని, పాడిరైతులు టీకాలు ఇప్పించడంలో నిర్లక్ష్యం ప్రదర్శించొద్దన్నారు. కార్యక్రమంలో సింగాపూర్ పశువైద్యాధికారి పి.రవీందర్‌రెడ్డి, పశువైద్య సిబ్బంది ఉన్నారు.

అడవి జంతువుల నుంచి రక్షించుకోవాలి

సైదాపూర్: రైతులు పాడి పశువులను అడవి జంతువుల నుంచి రక్షించుకోవాలని మండల పశువైద్యాధికారి విజేందర్‌రావు సూచించారు. మండలంలోని గర్రెపల్లిలో మంగళవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. చిగురుమామిడి మండలంలో పశువుల పాకలపై అడవి జంతువులు, ఊర కుక్కలు దాడులు చేస్తూ హతమారుస్తున్నాయని, మండలంలోని రైతులు అప్రమత్తంగా ఉండాలని, పాకలు పొలాల వద్ద ఉంటే లేగదూడలకు ప్రత్యేకంగా ఇనుప కంచెలు ఏర్పాటు చేయాలని కోరారు.

ఉపాధ్యాయుల ధర్మాగ్రహ దీక్ష



నిరసన తెలుపుతున్న నాయకులు

రామడుగు: రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల డీఏ, పీఆర్‌సీతో పాటు ఇతర సమస్యలను తక్షణం పరిష్కరించాలని, మండలంలోని గోపాల్‌రావుపేట జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో మంగళవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నాయకులు ఉపాధ్యాయ ధర్మాగ్రహ దీక్ష చేశారు. మధ్యాహ్నం భోజన విరామ సమయంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి అంబటి వేణుకుమార్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు శైలజ, మంజుల, వనితాకుమారి, మంజుశ్రీ, హన్మండ్లు, సమ్మయ్య, చంద్రశేఖర్, అస్గర్ అలీ, సత్యనారాయణరెడ్డి, జలపతిరెడ్డి, రాజమహేందర్, వీర్‌పాల్, సుధాకర్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు వినియోగించుకోవాలి

- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సత్యం

గంగాధర: గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం రైతులకు సూచించారు. మండలంలోని మధురానగర్, నారాయణపూర్, మంగపేట గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను మంగళవారం ప్రారంభించారు. కేంద్రాల్లో మద్దతు ధర లభిస్తుందని, రైతులకు ఇబ్బంది కలుగకుండా కేంద్రాల వద్ద సౌకర్యాలు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని, సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం రూ.ఐదువందల బోనస్ చెల్లిస్తుందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జాగిరపు రజితశ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దూలం బాలాగౌడ్, వైస్ చైర్మన్ వేముల భాస్కర్, తోట కరుణాకర్, పురమల్ల మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు నాణ్యతపై దృష్టిసారించాలి

- ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి

తిమ్మాపూర్: రైతులు దిగుబడిపైనే కాకుండా పంట నాణ్యతపై దృష్టి సారించాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సూచించారు. తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి, నల్లగొండ, మక్తపల్లి, పర్లపల్లి, అల్గునూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం ప్రారంభించారు. అనంతరం అమ్మకానికి తీసుకువచ్చిన ధాన్యాన్ని డిజిటల్ కాంటాలో తూకం వేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దిగుబడి పెంచుకోవడం మంచిదే అదే క్రమంలో పండించిన పంట ఉత్పత్తుల్లో నాణ్యత ఉండాలని ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించడానికి ముందే తాలు, మట్టిపెళ్లలు లేకుండా చూసుకోవాలని, లేదంటే నష్టపోవాల్సి వస్తుందని రైతులకు సూచించారు. రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, సన్న, దొడ్డు రకం వడ్లు కలపడటం మంచి పద్ధతి కాదన్నారు. సన్నాలు పండించే రైతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రూ.500 బోనస్ ఇస్తోందన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రమణారెడ్డి, కేడీసీసీబీ డైరెక్టర్ కోటి, సొసైటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, డైరెక్టర్ గోపు మల్లారెడ్డి, నాయకులు నర్సింహారెడ్డి, తిరుపతిరెడ్డి, అనిల్, వీర చంద్రారెడ్డి, శ్రీనివాస్, ఎస్.కొండల్‌రావు, జి.తిరుపతి, పెంట వినోద్, నర్సయ్య, సంపత్, రమేశ్, సంపత్ రెడ్డి, జ్యోతి, కొత్త శ్రీనివాస్, సింగం శ్రీనివాస్, కె.లక్ష్మీనారాయణరెడ్డి, పోలు రమేశ్, రాము, ఆసిఫ్‌పాషా, రాయమల్లు పాల్గొన్నారు.

ఆరోగ్య ఉపకేంద్రానికి శంకుస్థాపన

శంకరపట్నం: మండలంలోని మొలంగూర్ గ్రామంలోఆరోగ్య ఉపకేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కేశవపట్నంలో జిల్లా వైద్యాధికారి సుజాతతో కలిసి ఆరోగ్య ఉపకేంద్రానికి శంకుస్థాపన చేశారు. మెట్‌పల్లి, గద్దపాక, తాడికల్ సహకార సంఘం ఆధ్వర్యంలోని కొనుగోళ్ల కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. రైతులు పండించిన సన్నాలకు ఐదువందల బోనస్ అందిస్తామన్నారు. విండో చైర్మన్లు సంజీవరెడ్డి, తిరుపతిరెడ్డి, మధుకర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌గౌడ్, తహసీల్దార్ భాస్కర్, ఎంపీడీవో ప్రభాకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బస్వయ్య, సీఈవో సదయ్య పాల్గొన్నారు.

నియామకం



ప్రవీణ్‌రెడ్డి

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని చిన్నపాపయ్యపల్లికి చెందిన నరేండ్ల ప్రవీణ్‌రెడ్డిని జిల్లా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్‌రోల్‌మెంట్ ఇన్‌చార్జిగా నియమించినట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మంగళవారం తెలిపారు. నియామకానికి కృషిచేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడికి ప్రవీణ్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ చొప్పదండి అధ్యక్షుడిగా చందు



చొప్పదండి: కాంగ్రెస్ పార్టీ చొప్పదండి అధ్యక్షుడిగా సీనియర్ నాయకుడు నిజానపురం చందును నియమిస్తూ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నియామక పత్రం అందించారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఎమ్మెల్యే సూచించారు. నియామకానికి సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే సత్యం, కాంగ్రెస్ పార్టీ నాయకులకు చందు కృతజ్ఞతలు తెలిపారు.

ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడిగా ప్రవీణ్



మానకొండూర్‌రూరల్: సహాయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన రాపాక ప్రవీణ్ నియామకమయ్యారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు టంకరి శివప్రసాద్ యాదవ్ మంగళవారం నియామక ఉత్తర్వులు జారీచేశారు. ప్రవీణ్ మాట్లాడుతూ... నాలుగు రాష్ట్రాల్లో ఎంతో మందికి రక్తం అందించి ప్రాణాలు కాపాడిన ప్రాణదాత సహాయ ఫౌండేషన్‌కు చైర్మన్‌గా ఎంపిక చేయడం సంతోషంగా ఉందన్నారు.

సంక్షిప్త వార్తలు

- **అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ**

శంకరపట్నం: మండలంలోని మొలంగూర్ అంగన్‌వాడీ కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి సుజాత మంగళవారం తనిఖీ చేశారు. చిన్నారుల భోజనం, హాజరుశాతం వివరాలు తెలుసుకున్నారు. కేశవపట్నం పీహెచ్‌సీలో మహిళా ఆరోగ్య క్యాంపును పరిశీలించారు. వెంట డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో చందు నాయక్, వైద్యాధికారి శ్రావణ్ ఉన్నారు.

- **ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన**

వీణవంక: మండల కేంద్రంలోని రైతువేదికలో వివిధ గ్రామాల రైతులకు ఆయిల్‌పామ్ సాగుపై హార్టికల్చర్ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. హార్టికల్చర్ అధికారులు కమలాకర్‌రెడ్డి, మంజువాణి, వ్యవసాయ అధికారి గణేశ్, ఏఈవోలు సంగీత, గౌతమి రైతులకు సూచనలు చేశారు. లోహియా కంపెనీ సీఈవో సిద్ధాంత్, మేనేజర్ భరత్ పాల్గొన్నారు.

- **చర్యలు తీసుకోవాలని వినతి**

రామడుగు: సికింద్రాబాద్‌లోని ముత్యాలమ్మ దేవాలయంలో విగ్రహం ధ్వంసం చేయడానికి ప్రయత్నించినవాపై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

- **ఆర్థికసాయం**

వీణవంక: మండల కేంద్రానికి చెందిన గొట్టే భాగ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న ట్యూరిటో, యప్ టీవీ సీఈవో పాడి ఉదయానందన్‌రెడ్డి మృతురాలి కుటుంబానికి రూ.ఐదువేలు అనుచరుల ద్వారా అందించారు. మాజీ జెడ్పీటీసీ ప్రభాకర్, నారాయణ, చిట్టి, సురేశ్, శ్రీను, లోకేశ్, వంశీ, అశోక్, తోట్ల రాకేశ్, తాళ్లపల్లి కుమారస్వామి ధన్‌రాజ్ ఉన్నారు.

- **చెక్కు అందజేత**

వీణవంక: మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో గెల్లు లస్మయ్యకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కు మంజూరైంది. టీపీసీసీ మెంబర్ కర్ర భగవాన్‌రెడ్డి మంగళవారం చెక్కు అందించారు. ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ చెక్కు మంజూరుకు కృషి చేశారు.

క్రైం వార్తలు

తాళం వేసిన ఇంట్లో చోరీ

జమ్మికుంట: పట్టణంలో తాళం వేసిన ఓ ఇంట్లో చోరీ జరిగింది. టౌన్ సీఐ వరంగంటి రవి తెలిపిన వివరాలు.. హౌజింగ్ బోర్డు కాలనీకి చెందిన బోగం లక్ష్మి 18న ఇంటికి తాళం వేసి బంధువుల వద్దకు వెళ్లింది. మంగళవారం తాళం పగులగొట్టి ఉంది. ఇంట్లోకి వెళ్లి చూడగా రూ. 9వేల నగదు, వెండి వస్తువులు చోరీ చేశారని ఫిర్యాదు చేయగా కేసు దర్యాప్తు చేస్తున్నామని వివరించారు.

అదృశ్యమైన వ్యక్తి మృతి

జమ్మికుంట: మానసికస్థితి సరిగా లేని వ్యక్తి ఇటీవల అదృశ్యమై బావిలో శవమై తేలాడు. గ్రామస్తులు తెలిపిన వివరాలు.. శాయంపేట కు చెందిన రాచపల్లి సంపత్(35) శనివారం ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాకపోవడంతో తల్లి సరోజన పోలీసులకు ఫిర్యాదు చేసింది. మంగళవారం తండ్రి రాములు, కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెతకగా గ్రామ శివారులోని బావిలో తేలాడు.

పలువురిపై కేసు

జమ్మికుంట: ఇంటి స్థలం వివాదంలో ఇద్దరిపై కేసు నమోదు చేశామని టౌన్ సీఐ వరంగంటి రవి తెలిపారు. ఇల్లందకుంట మండలం మల్లివానిపల్లికి చెందిన కనుమల భూమారెడ్డికి మున్సిపల్ పరిధి కొత్తపల్లి శివారులో ఆరు గుంటల ఇంటి స్థలం ఉంది. కొత్తపల్లికి చెందిన వ్యక్తి స్థలాన్ని దున్నించాడు. అడ్డుకోగా చంపుతామని బెదించాడని బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేశామన్నారు.

మానకొండూర్‌రూరల్: తిమ్మాపూర్ మండలంకు చెందిన ఎల్కపల్లి సంపత్‌ను గంగిపల్లికి చెందిన ఇద్దరు బూతులు తిడుతూ దాడి చేశారు. ఎస్సీ, ఎస్టీ కేసు నమోదుచేశామని సీఐలక్ష్మీనారాయణ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

తిమ్మాపూర్: మండలంలోని ఇందిరానగర్ స్టేజీ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలయ్యాయి. నల్లగొండకు చెందిన జింక మల్లేశం మంగళవారం బైక్‌పై కరీంనగర్ వెళ్తుండగా ఆర్టీసీ బస్సు వెనుక నుంచి ఢీకొట్టింది. స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించారు.

భూసేకరణ సమావేశం

గంగాధర: మండలంలోని గర్శకుర్తి గ్రామంలో రెవెన్యూ అధికారులు మంగళవారం రైతులతో భూసేకరణ సమావేశం నిర్వహించారు. గ్రామ రెవెన్యూ పరిధిలో మనోహరాబాద్–కొత్తపల్లి రైల్వే లైన్ నిర్మాణం కోసం 43.34 ఎకరాల వ్యవసాయ భూమిని సేకరిస్తున్నామని, 2013 భూసేకరణ చట్టం ప్రకారం నిర్వాసితులకు పరిహారం చెల్లించనున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కరీంనగర్ ఆర్డీవో మహేశ్వర్, తహసీల్దార్ అనుపమరావు, డిప్యూటీ తహసీల్దార్ వినయ్‌కుమార్, కార్యదర్శి తిరుపతి, సిబ్బంది రజిని,కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నార

విద్యార్థులకు బ్యాగులు



శంకరపట్నం: మండలంలోని ఏరడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం యూత్ ఫర్ సేవా, భరోసా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బ్యాగులు, నోట్‌బుక్స్, ఇతర విద్యా సామగ్రి అందించారు. కార్యక్రమంలో నిర్వాహకులు అకినపల్లి నాగరాజు, హెచ్‌ఎం భూంరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థినికి అభినందనలు



సైదాపూర్: మండలంలోని సోమారం మోడల్ స్కూల్ విద్యార్థిని అఖిల రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలకు ఎంపికైంది. ప్రిన్సిపాల్ సంపత్‌కుమార్, ఉపాధ్యాయ బృందం మంగళవారం అఖిలను అభినందించారు. ఎస్‌జీఎఫ్ అండర్ 19 ఉమ్మడి కరీంనగర్ హాకీ, సాఫ్ట్‌బాల్ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచిందన్నారు. ఫిజికల్ డైరెక్టర్ ఉయ్యాల విష్ణువర్ధన్ కృషితో పాఠశాల నుంచి చాలా మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికవుతున్నారని ప్రిన్సిపాల్ సంపత్‌కుమార్ పీడీని అభినందించారు.



సీఎం, మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం

మానకొండూర్: ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్‌చాన్స్‌లర్‌గా దళితవర్గానికి చెందిన ప్రొఫెసర్ కుమార్ మొగ్లారామ్‌ను నియమించినందుకు మానకొండూర్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే సత్యనారాయణ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. నాయకులు అశోక్, కోటి, సురేశ్, శ్యాం, కుమార్ ఉన్నారు.